
చెత్తగా నిర్వహణ!

● వినియోగానికి పనికిరాకుండా ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ టాయ్‌లెట్స్ ● మెయింటెనెన్స్‌కు స్వస్తి?



బ్యాంక్ కాలనీ రోడ్‌లోని ప్రీ-ఫ్యాబ్ టాయ్‌లెట్



గాయత్రినగర్ రాక్ గార్డెన్ పార్కు వద్ద ఏర్పాటు చేసిన పీఎఫ్‌టీ

అల్లాపూర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బహిరంగ మలమూత్ర విసర్జన అనాగరికం, నిషిద్ధం కూడా. అయితే, వృద్ధులు, డయాబెటీస్ వంటి రుగ్మతల బారిన పడిన వారికి 'నేచర్ కాల్స్'ను ఓపికతో బిగపట్టటం కష్టం. ఇలాంటి వారికి, ఇంటికి దూరంగా ఉన్న వారికి అత్యవసర పరిస్థితుల్లో ప్రయోజనం కలిగేలా రెండు మూడు సంవత్సరాల క్రితం జీహెచ్ఎంసీ 'ప్రీ-ఫ్యాబ్రికేటడ్ టాయిలెట్'లను ఏర్పాటు చేసింది. ఆలోచన మంచిదే కానీ ఆచరణ ముఖ్యమని అధికారులకు అప్పుడూ, ఇప్పుడూ తెలిసి రావట్లేదు. ఆరంభ శూరత్వంగా లక్షలు వెచ్చించి ఇన్‌స్టాల్ చేయించిన ఈ పీఎఫ్‌టీలు వాడుకకు అస్సలు పనికి రావు సరికదా, వాటి దగ్గరకు వెళ్లాలంటేనే రోతగా ఉందని సామాన్యులు వాపోతున్నారు. అసలు పీఎఫ్‌టీలు ఏర్పాటు చేసిందే సిటీని అందంగా తీర్చిదిద్దేందుకు. అలాంటిదిప్పుడు అవే వెక్కిరిస్తున్నట్టు అక్కడక్కడా దర్శనమిస్తున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ హైదరాబాద్ అంటూ అప్పటికప్పుడు హడావిడి చేసే జీహెచ్ఎంసీ అధికారులు అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటారు. ప్రజల అవసరాలకంటూ పలు చోట్ల ఏర్పాటు చేసిన ప్రీ-టాయ్‌లెట్స్ సరైన నిర్వహణ లేక వాటిని వినియోగించటానికి వీలు లేకుండా పోయింది. బ్యాంక్‌కాలనీ రోడ్డు, సున్నం చెరువు కట్ట మీద, రాక్ గార్డెన్ పార్కు వద్ద, ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ఆవరణల్లో .. ఇలా పలు చోట్ల ఏర్పాటు చేసిన ఈ 'ప్రీ-టాయిలెట్స్'ను జనం ఫ్రీగా వినియోగించుకోమన్నా చేసుకునే పరిస్థితి లేదు. కుండీలు పగిలిపోయి ఉండటం, నల్లాలు (ఫిటింగ్స్) విరిగి ఉండటం వంటి కారణాలు ఒకటైతే, అసలు ట్యాంకులో నీరు నింపకుండా 'మేయింటేయిన్' చేయడం ప్రధాన కారణం. అసలు పీఎఫ్‌టీలను ఏర్పాటు చేసింది అత్యయిక సమయాల్లో వాడుకునేందుకు కాదు.. కేవలం కాంట్రాక్టర్లకు 'పాడి ఆవు' చందానికేనా అన్న అనుమానం సామాన్యుల్లో కల్గుతోంది.

నీరు నింపకుండా టాయిలెట్స్ నిర్వహణ ఏంటి?

ఇక్కడి పార్కులో మార్నింగ్ వాక్ అంటూ ఎంతో మంది పెద్ద వయస్కులు, మహిళలు వస్తారు, పబ్లిక్ అయితే టాయ్‌లెట్ ఉంది. కానీ దాన్ని ఎన్నడూ ఎవరన్నా ఉపయోగించింది చూడ లేదు. 'వాష్ రూం'కు ముఖ్యంగా కావాల్సింది నీరు, అదే లేనప్పుడు టాయ్‌లెట్‌ను ఉచితంగా అందించినా ప్రయోజనం ఉం డదు. ఈ చిన్న లాజిక్‌ను అధికారులు గుర్తుంచుకోకపోతే ఎలా అని గాయత్రినగర్ సీనియర్ సిటిజన్ ప్రతినిధి ఒకరు ప్రశ్నించారు.

\- సీనియర్ సిటిజన్ రామచంద్రయ్య, పద్మావతి నగర్

మెయింటెనెన్స్‌పై శ్రద్ధ వహించాలి



ప్రీ-టాయ్‌లెట్స్ అనేది ఓ మంచి ఆలోచన. అయితే ఇది ఆచరణలో మంచి ఫలితాలి వ్వాలంటే దాని పరిసరాలు శుభ్రంగా ఉంచాలి. ఎందుకంటే ఎంత ఇబ్బందికర పరిస్థితి అయినా నీళ్ల లేకుండా టాయిలెట్‌కు పోలేం కదా. వాటి మెయింటెనెన్స్ పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి.

\- వెంకటాచార్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, గాయత్రి నగర్

కాంట్రాక్టు ఎవ్వరికీ ఇవ్వలేదు



ప్రీ-టాయ్‌లెట్స్‌కు గత సంవత్సరం కాలంగా మెయింటెనెన్స్ కాంట్రాక్టు ఎవ్వరికీ ఇవ్వలేదు. ఇటీవలే వాటి గణాంకాలు తీయించాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని ఎలా పునరుద్ధరించాలి, మెరుగుపరచాలా లేదా ప్రత్యామ్నాయంగా వేరే ఏదైనా ఏర్పాటు చేయాలా అన్ని విషయాలను నిర్ధారిస్తారు. మొత్తం మీద బహిరంగ మూత్ర విసర్జన జరగకుండా చేయాలన్నదే మా ఉద్దేశం.

\- డా.కార్తిక్, ఏఎంఓహెచ్, మూసాపేట్ సర్కిల్

ఎంఎంటీఎస్ రైళ్ల రాకపోకల వేళలు



అల్లాపూర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా వైపునకు సమయ సూచికలు (గమనిక ++ గుర్తు కల్గిన ట్రైన్ సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం.) ఇలా ఉన్నాయి.

● లింగంపల్లి వైపునకు: ఉదయం 05:57, 06:12, 07:02, 08:17, 08:32, 09:02, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12
● సాయంత్రం: 16:57, 17:42++, 17:57, 18:27,
● రాత్రి: 19:22, 19:15, 20:22, 20:42++, 21:02, 21:07, 21:42++, 22:12, 22:37, 23:17++ ● అర్ధరాత్రి 00:17
● ఫలక్‌నుమా వైపునకు ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41
● సాయంత్రం: 16:31++, 17:21, 17:56++, 18:16, 18:56++, 19:36
● రాత్రి: 20:16++, 21:41, 21:51, 22:21, 23:05, 23:40
● హైదరాబాద్ వైపునకు: ఉదయం: 07:20, 08:15, 10:05
● సాయంత్రం: 16:20++, 17:30, 19:10 ● రాత్రి 20:13, 21:25
●మేడ్చల్‌కు ఉదయం 10:26గంటలకు, సాయంత్రం 18:46గంటలకు
● ఘట్‌కేసర్‌కు సాయంత్రం: 17:36 గంటలకు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.18, బెండకాయ రూ.40, పచ్చిమిర్చి రూ.35, బజ్జీమిర్చి రూ.21, కాకరకాయ రూ.45, బీరకాయ రూ.40, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.45, క్యారెట్ రూ.16, గోబిపువ్వు రూ.20, దొండకాయ రూ.40, చిక్కుడుకాయ రూ.55, గోరుచిక్కుడు రూ.40, బీట్‌రూట్ రూ.15, క్యాప్సికం రూ.31, ఆలుగడ్డ రూ.21, కీర రూ.15, దోసకాయ రూ.18, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.65, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.24, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.43, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.30, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.50-60, మునగకాయలు రూ.6-8, పచ్చిబఠాణి రూ.40, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండుమిర్చి రూ.160, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.140, చింతపండు రూ.140, పండుమిర్చి రూ.80, ఉసిరి రూ.85, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.55, లోబా రూ.25, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



ప్రకాశ్‌నగర్‌లో గుంతలమయంగా రోడ్డు

రోడ్డు బాగుచేయరూ...!

కూకట్‌పల్లి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): గతంలోనే మరమ్మతులు చేసిన రోడ్డు నేడు గుంతలమయంగా మారింది. కూకట్‌పల్లి డివిజన్ ప్రకాష్‌నగర్ చేపల మార్కెట్ నుంచి జగద్గిరిగుట్టవైపు వెళ్తున్న దారిలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతల పడినరోడ్డులో నుంచి వెళ్తుండటంతో వాహనాలు పాడవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే రోడ్డులో అప్పుడప్పుడూ నీళ్ల నిలబడుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల రోడ్డులో వెళ్లాలంటేనే వళ్లు నొప్పులు వస్తున్నాయని మున్సిపల్ అధికారులు గుంతల రోడ్డును పరిశీలించి వీలైనంత త్వరగా బాగుచేయాలని పలువురు కోరుతున్నారు.

విజయశాంతికి అభినందన



ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సినీనటి విజయశాంతిని శనివారం కాంగ్రెస్ పార్టీ బాలాజీనగర్ డివిజన్ సీనియర్ నాయకులు సాధుప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. సలీం, జోగారావు, కొండల్‌రెడ్డి, శంకరయ్య, మల్లి, రాము, గణేష్, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

\- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి)





'ఒక్కపూట' తిప్పలు

ఒంటి పూట బడులు శనివారం ప్రారంభమయ్యాయి. ఒక పక్క మధ్యాహ్నానికే ఇంటికి వెళ్తున్నామన్న ఆనందం.. మరొపక్క బయటకు రాగానే మండుతున్న ఎండల వల్ల ఇబ్బందులు పడ్డారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు పిల్లల రాక కోసం తల్లిదండ్రులు ఎదురు చూపులు తప్పలేదు. మండుతున్న ఎండలకు మిట్టమధ్యాహ్నం చున్నీలు, పైట కొంగులు తలపై వేసుకొని చిన్నారుల రాక కోసం ఎదురు చూశారు. కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు సమీపంలోని విజేత సూపర్‌మార్కెట్ లేన్, హౌసింగ్‌బోర్డు ఫంక్షన్‌హాల్ వద్ద ఉన్న పాఠశాలల వద్ద తల్లిదండ్రుల నిరీక్షణ కనిపించింది. హైస్కూల్ విద్యార్థులు సైతం ఎండకు విలవిలలాడిపోతూనే ఇంటికి చేరుకున్నారు.



\- కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి)



క్షేత్రస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న అడిషనల్ సీసీపీ గంగాధర్

హౌసింగ్‌బోర్డు స్థల పరిశీలన

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కైత్లాపూర్‌లోని టీజీహెచ్‌బీ స్థలాన్ని శనివారం జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు సందర్శించారు. ఇటీవల సర్వే నంబర్ 988లో ఓ ప్రైవేటు బిల్డర్ మూడు టవర్ల నిర్మాణం కోసం 40 అడుగుల రోడ్డు చూపించి జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు తీసుకొని నిర్మాణ పనులు చేపట్టాడు. సదరు నిర్మాణానికి చూపించిన రోడ్డు స్థలం హౌసింగ్‌బోర్డుకు చెందిందని వెస్ట్రన్ డివిజన్ ఈఈ కిరణ్‌బాబు సోమవారం జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అడిషనల్ సీసీపీ గంగాధర్, కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ సీపీ గణపతి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇది హౌసింగ్‌బోర్డుదే అని తేల్చినట్లు టీజీహెచ్‌బీ వెస్ట్రన్ డివిజన్ ఈఈ కిరణ్‌బాబు తెలిపారు.



ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్‌లో ఇఫ్తార్‌విందు

హైదర్‌నగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన, ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్‌విందులు మత సామరస్యానికి ప్రతీకని అన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు సతీష్‌రావు, టీడీపీ నయకులు కొడాలి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ను బెదిరించిన నలుగురిపై కేసు

బాలానగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఎందుకు న్యూసెన్స్ చేస్తున్నారని విధి నిర్వహణలో ఉన్న పెట్రోమొబైల్ కానిస్టేబుల్ అడిగినందుకు అతనిపై దురుసుగా ప్రవర్తించి, అంతు చూస్తామని బెదిరించినందుకు నలుగురిపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాలానగర్ సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం... హోలీ సందర్భంగా శుక్రవారం సాయంత్రం కొందరు న్యూసెన్స్ చేస్తున్నారని బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి గిరినగర్ నుంచి డయల్ 100కు ఫోన్ వచ్చింది. దీంతో పెట్రోమొబైల్-2 ఇన్‌చార్జి ఎం.శంకర్ గిరినగర్‌కు చేరుకున్నాడు. అప్పటికే అక్కడ ఒక లేడీ మరో ముగ్గురు యువకులు కిరాణా షాపుముందు హల్‌చల్ చేస్తున్నారు. ఎందుకు గొడవ చేస్తున్నారని అడిగినందుకు శంకర్‌ను నెట్టి వేసి 'నీ అంతు చూస్తాం' అని బెదిరించారు. అందులో ఒక వ్యక్తి 'నేను రిపోర్టర్' అని బెదిరిస్తూ వీడియో తీయడంతో... తనను బెదిరించినందుకు గాను శంకర్ ఇచ్చిన ఫిర్యాదులో శేఖర్, అఖిల్, ఆదిత్య, కళ అనే మహిళ(మొత్తం నలుగురు)పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడి మృతి



రాజన్

హైదర్‌నగర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాన్ని భారీ ట్రక్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. కేపీహెచ్‌బీ ఎస్సై మన్యం తెలిపిన వివరాల ప్రకారం... కేరళకు చెందిన ఫన్నీ రాజన్(39) బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి కుత్బుల్లాపూర్ సుభాష్‌నగర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. రాజన్ చింతల్‌లోని భార్గవ్ ఎంటర్‌ప్రైజెస్‌లో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం మియాపూర్ నుంచి కూకట్‌పల్లి వైపు ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. మెట్రో పిల్లర్ 681వద్దకు రాగానే వెనుక నుంచి వేగంగా వచ్చిన భారీ లారీ రాజన్ వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో కిందడటంతో తలకు ఉన్న హెల్మెట్ ఊడిపోయి రాజన్ తలకు తీవ్ర గాయ్యాలతో అక్కడిక్కడే మృతిచెందాడు. లారీ డ్రైవర్ రాహుల్ కుమార్ కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



బస్తీవాసులతో సమావేశమైన కార్పొరేటర్ సతీష్‌గౌడ్

మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం

ఫతేనగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధి భరత్‌నగర్, ఎస్పీనగర్, జేపీనగర్‌లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శనివారం పర్యటించి బస్తీవాసులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. బస్తీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, ప్రెషర్ తక్కువగా వస్తోందని, ఒక బిందే నీరు పట్టుకోవాలన్నా ఇబ్బంది పడుతున్నామని బస్తీవాసులు కార్పొరేటర్‌కు విన్నవించారు. జేపీనగర్‌లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉన్నదని 20 అడుగుల వరకు లోతులో 900డయా వేస్తే మంచి నీటి సమస్య పరిష్కారం అవుతుందని కార్పొరేటర్‌కు స్థానికులు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు పట్టాలని జలమండలి డీజీఎం శివ, మేనేజర్ జెక్కికి కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో జేపీనగర్, ఎస్పీనగర్ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ

సీపీఐని బలోపేతం చేయాలి

హైదర్‌నగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్ల మండల పరిధిలోని మహాసభ ఎం.దావీద్ అధ్యక్షతన శ్రీనగర్ సీపీఐ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ హాజరై మాట్లాడుతూ సీపీఐ పేద ప్రజల పార్టీ అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అర్హులైన పేద ప్రజలకి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా పాటుపడాలని కోరారు. అనంతరం ఇంద్రనగర్ శాఖ కార్యదర్శి గా చంద్రమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాములు, లక్ష్మయ్య, మాధవి, కనకమ్మ, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

బస్తీల్లో తాగునీటి కటకట

● పట్టించుకునే నాథుడేడి?
● నల్లా కనెక్షన్ల ద్వారా సరఫరా అంతంతే..
● పేమెంట్ ట్యాంకర్లపైనే.. అధికారుల దృష్టి

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 14 (ఆంధ్రజ్యోతి): తాగునీరు లేక గొంతెండుతోంది. రోజు విడిచి రోజు నీటి సరఫరా ఏది? పైపులైన్ మరమ్మతులు, లీకేజీల పేరుతో సరఫరాలో అంతరాయం వల్ల పేదోడి గొంతు తడి ఆరిపోతున్నా పట్టించుకునే నాథుడేడి? బస్తీలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఐదు రోజుల క్రితం మూసాపేట్ కార్పొరేటర్ జలమండలి ఫిల్లింగ్ స్టేషన్‌కు తాళం వేశారంటే అక్కడి ప్రజల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నల్లా ద్వారా నీటిసరఫరా చేయకుండా ట్యాంకర్ల ద్వారా అమ్ముకోవడం అక్కడి ప్రజలనే కాదు.. ప్రజాప్రతినిధిని కలచివేసింది. అయినా జలమండలి అధికారులు ట్యాంకర్ల ద్వారా అమ్ముకొని సొమ్ముచేసుకునే ప్రయత్నాలు తప్ప చేయి ఆడితే డొక్కాడని కుటుంబాలకు సరిపడా నీళ్ల ఇద్దామన్న ఆలోచన చేయడం లేదు.

నీళ్లు అమ్ముకోవడం ఏంటి ?

కూకట్‌పల్లి జలమండలి పరిధిలోని కేపీహెచ్‌బీ, మూసాపేట్, అల్లాపూర్, ఫతేనగర్, బాలానగర్ ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్య తీవ్రంగా ఉంది. రోజు విడిచి రోజు నీళ్లు ఇస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో 45 నిమిషాలకు మించి సరఫరా జరగడం లేదు. దానికి తోడు మీటర్లకు మోటార్లు పెట్టి లాగిస్తే తప్ప నీరు సంపు నిండడం లేదు. ఏదేని కారణాల వల్ల ఒకటి, రెండు రోజులు నీటి సరఫరాలో అంతరాయం కలిగితే బస్తీల్లోని ప్రజలు దాహార్తితో అల్లాడిపోతున్నారు. అప్పటికే స్టోరేజీలుగా ఉన్న ఫిల్లింగ్ స్టేషన్ల నుంచి వందలాది ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోంది. బస్తీల్లోని ప్రజలు 'అయ్యా.. సారూ మాకు కాసిన్ని నీళ్లు ఇవ్వండి' అని బతిమిలాడినా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. దీంతో ప్రజలు అధికారులపై తిట్ల పురాణానికి దిగుతున్నారు. చేసేది లేక సంబంధిత కార్పొరేటర్ల వద్దకు వెళ్లి నీటి సమస్యకు పరిష్కారం చూపాలని వేడుకుంటున్నారు. అధికారులు మాత్రం ఇవేమీ పట్టించుకోవడం లేదు.

కేపీహెచ్‌బీలో 220-250, బాలాజీనగర్‌లో 120-150, మూసాపేట్‌లో 110-130 ట్యాంకర్ల చొప్పున బుకింగ్ అవుతున్నాయి. నీటి సరఫరాతో సంబంధం లేకుండా రోజూ పేమెంట్ ట్యాంకర్ల ద్వారా వ్యక్తిగత గృహాలు, అపార్ట్‌మెంట్స్, గేటెట్ కమ్యూనిటీలకు నీటిని అమ్ముకుంటున్నారు. మూసాపేట్ ప్రాంతాల్లో వరుసగా ఐదు రోజుల పాటు నీటిసరఫరా లేదు. దీంతో అక్కడి జనం కార్పొరేటర్‌ను సంప్రదించడంతో ఆయన అధికారులను నిలదీయడానికి వచ్చారు. వారి నుంచి స్పందన లేకపోవడంతో ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలో అర్థం కాక ఏకంగా ఫిల్లింగ్ స్టేషన్‌కు తాళం వేసి తాగు నీటి సమస్య ఏ మేరకు ఉందో జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి తెలిసేలా చేశారు. కానీ ఆ కాసేపు మాట్లాడుకున్న అధికారులు ఆ తర్వాత నల్లా ద్వారా సప్లై కాకుండా ట్యాంకర్ల ద్వారా బుకింగ్ చేసుకున్న వారికి సరఫరా చేసి మాకు పేమెంట్ ట్యాంకర్లే ముఖ్యం అని సందేశం ఇవ్వడం అక్కడి ప్రజలను ఏ మాత్రం ఖాతరు చేయలేదని చెప్పవచ్చు.



మూసాపేట్‌లో ఫిల్లింగ్ స్టేషన్‌కు తాళం వేస్తున్న కార్పొరేటర్ మహేందర్(ఫైల్)

బస్తీలకు ఉచితంగా ట్యాంకర్లు పంపిస్తున్నాం

వేసవి కావడంతో తాగునీటి సమస్య ఉంది. లో ప్రెషర్, సప్లైలో అంతరాయం ఉన్న బస్తీలకు ఉచితంగా ట్యాంకర్లలో సరఫరా చేస్తున్నాం. ఎక్కడైనా ఏదేని సమస్య ఉంటే సంబంధిత సెక్షన్ మేనేజర్, డీజీఎం లేదా నేరుగా కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న జీఎం కార్యాలయంలో సంప్రదించవచ్చు. ప్రస్తుతం హస్మత్‌పేట్ పరసర ప్రాంతాల్లో ప్రజల విజ్ఞప్తి మేరకు ఉచిత ట్యాంకర్లను పంపిస్తున్నాం. కూకట్‌పల్లి జలమండలి పరిధిలో రోజుకు 30 ట్రిప్పులు బస్తీలు, చలివేంద్రాలకు సరఫరా చేస్తున్నాం.

\- అంబటి ప్రభాకరరావు, జలమండలి జీఎం, కూకట్‌పల్లి

ప్రజల గోడు ఆలకించండి..

తాగునీటి సమస్య గురించి బాలానగర్, అల్లాపూర్ కార్పొరేటర్లు ఆవుల రవీందర్‌రెడ్డి, సబీహాగౌసుద్దీన్ జలమండలి అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. బస్తీలు, కాలనీల్లో నీటి ఎద్దడి గురించి విపులంగానే వివరించారు. ఇక మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ఏకంగా ఒకడుగు ముందుకేసి జనతానగర్‌లోని వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ గేటుకు తాళంవేసి అధికారులకు ముచ్చెమటలు పట్టించారు. సదరు కార్పొరేటర్‌పై కూకట్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం, విజిలెన్స్ అధికారులు వచ్చి తాళం పగలగొట్టి యథావిధిగా ట్యాంకర్లు సరఫరా చేయడం జరిగింది. కానీ మూసాపేట్ పరిసర ప్రాంతాల్లోని బస్తీల ప్రజల గొంతు తడపడానికి మాత్రం అధికారులు చొరవ తీసుకోలేదు. ఇక బాలాజీనగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లితో పాటు ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, వివేకానందనగర్, కూకట్‌పల్లి డివిజన్ల పరిధిలోని బస్తీలు, కాలనీల్లో ఫిబ్రవరిలోనే నీటి సమస్య తలెత్తింది. మార్చిలో ట్యాంకర్లపై ఆధారపడుతున్న ప్రజలకు ఏప్రిల్, మే లో నీటి గురించి ఆలోచిస్తేనే భయమేస్తుందని జనం చర్చించుకుంటున్నారు. బస్తీల్లో ట్యాంకర్ బుకింగ్ చేద్దామన్నా తగినంత సంపులు లేవు. పేమెంట్ ట్యాంకర్లపైన దృష్టిసారిస్తున్న అధికారులు పేదలు నివాసం ఉండే బస్తీల్లోని ప్రజల గొంత తడిపే ప్రయత్నానికి శ్రీకారం చుట్టాలని అధికారులను వేడుకుంటున్నారు.


గల్పర్ మిషన్‌తో మురుగునీటిని తోడుతున్న సిబ్బంది

మురుగునీటిని కట్టడి చేసిన అధికారులు

పేట్‌బషీరాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): మురుగు పరుగు పొంగుతున్న డ్రైనేజీలు, విజృంభిస్తున్న దోమలు, ఇబ్బందుల్లో కాలనీ వాసులు అనే శీర్షికన శనివారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్‌లోని బృందావన్‌కాలనీ, రాఘవేంద్రాకాలనీల్లో మురుగునీరు పొంగి రహదారులపై పారుతుంది. దీంతో అధికారులు గల్పర్ మిషన్‌తో మురుగునీటిని కట్టడి చేశారు. రాఘవేంద్రకాలనీలో మురుగునీటి పైపులైన్ సామర్థ్యం సరిపోకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడుతోందని, అధికారులు ఈ ప్రాంతంలో నూతన పైపులైన్‌ను ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొంటున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

అభివృద్ధి పనుల పరిశీలన

షాపూర్‌నగర్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రోడామిస్త్రీనగర్-బీ, సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లలో కోటి రూ.15లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డు అభివృద్ధి పనులను శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ పరిశీలించారు. స్థానికులతో కలసి ఆయా కాలనీల్లో పర్యటించారు. అలాగే అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను అడిగి తెలుసుకొన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి భవనాన్ని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, నవీన్‌సాగర్, బలరామ్, కొండప్ప, యాదగిరి, మధు, వెంకటేశ్, శ్రీనివాస్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

అమ్మకాల్లో కచ్చితత్వాన్ని పాటించాలి

షాపూర్‌నగర్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా మార్కెట్ యార్డు ఇన్‌స్పెక్టర్ రవీంద్ర శనివారం షాపూర్‌నగర్‌లోని రైతుబజార్ మార్కెట్ సబ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సబ్ యార్డులోని కాంటాలను తనిఖీ చేశారు. వినియోగదారులు మోసపోకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.


సబ్ మార్కెట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న మార్కెట్ అధికారులు

కార్యక్రమంలో మార్కెట్ యార్డు సూపర్‌వైజర్, తూనికలు కొలతల కమిటీ సభ్యురాలు శివపార్వతి, వినియోగదారులు పాల్గొన్నారు.


ప్రజా సమస్యలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

హామీలను తక్షణమే పరిష్కరించాలి

షాపూర్‌నగర్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి శనివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన ప్రజా సమస్యల పరిష్కారానికై పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కమిటీ పిలుపు మేరకు మండల పరిధిలోని సూరారం డివిజన్ కళావతినగర్‌లో ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యారన్నారు. ప్రజలు సమస్యలను ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడానికి 20వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంజయ్‌గాంధీనగర్ ప్రాంతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, వేసవి ప్రారంభానికి ముందే భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు ఎండిపోయి నీటి సమస్య తీవ్రస్థాయిలో ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు రావుల స్వాతి, కె.శ్రీను, సంతోష్, సత్యం, సాయి, ముని, యాదగిరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్యాద పూర్వక కలయిక

రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.క్రిష్ణయ్యను శనివారం కుత్బుల్లాపూర్‌కి చెందిన కార్మిక నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికుల సమస్యలపై చర్చించారు.

- షాపూర్‌నగర్, ఆంధ్రజ్యోతి



100% పన్ను వసూళ్లే లక్ష్యం

- కమిషనర్లు



దుండిగల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇంటి పన్ను నూటికి నూరు శాతం వసూళ్లు చేసేవిధంగా ముందుకు సాగుతున్నామని కమిషనర్లు ఎన్.వెంకటేశ్వర నాయక్, సాబేర్ అలీలు వెల్లడించారు. దుండిగల్ మున్సిపాలిటీలో మొత్తం రూ.36.25 కోట్లను వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.20 కోట్లు వసూలైనట్లు దుండిగల్ కమిషనర్ తెలిపారు. మున్సిపాలిటీలో మొత్తం 27,531 నివాసాలు, కమర్షియల్ నిర్మాణాలు 1,391, ఇతరత్రా 66 నివాసాలున్నాయి. సంవత్సరానికి రూ.36.25 కోట్లను పన్నుల రూపంలో వసూలు చేయాల్సి ఉంది. బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పూర్తిస్థాయిలో గత మాసం రోజులుగా నిర్విరామంగా ఇదే పనిలో నిమగ్నమయ్యారని తెలిపారు. ఇప్పటివరకు చెల్లించని మొండి బకాయిలను వసూలు చేసే విధంగా కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మార్చి 31ని టార్గెట్‌గా పెట్టుకుని 100 శాతం పన్నులు చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని కమిషనర్ వెంకటేశ్వరనాయక్ తెలిపారు.

కమర్షియల్ పన్నులూ.. వసూలు చేస్తాం



మున్సిపల్ పరిధిలో రూ.36 కోట్లకు పైగా పన్నులు సంవత్సరానికి వసూలు చేయాలి. రూ.20 కోట్లు వసూలు చేశాం. పది రోజుల్లో మిగతా రూ.16 కోట్లను వసూలు చేసి నూటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేస్తామని స్పష్టం చేశారు. వసూలు కోసం సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు. కమర్షియల్ పన్నులు కూడా పూర్తిస్థాయిలో వసూలు చేసేవిధంగా ప్రయత్నాలు సాగుతున్నాయి.

- దుండిగల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్

ప్రణాళికతో ముందుకెళ్తున్నాం



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి ఒక్కరూ పన్నులు చెల్లించేలా తాము ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. రూ.72 కోట్ల టార్గెట్‌లో ఇప్పటివరకు రూ.48 కోట్లను వసూలు చేశాం. మిగతా పన్నులను గడువులోగా వసూలు చేసేందుకు కృషి చేస్తున్నాం. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకెళ్తూ వందశాతం పన్నులు వసూలు చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

- నిజాంపేట కమిషనర్ సాబేర్ అలీ

నిజాంపేటలో..

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 83,490 నివాసాలుండగా వార్షిక పన్నులు రూ.72 కోట్లు లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు రూ.48 కోట్లు వసూలు కాగా మరో రూ.24 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. బిల్ కలెక్టర్లు, రెవెన్యూ సిబ్బంది నెల రోజులుగా నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు.. మార్చి 31వరకు వందశాతం పూర్తి చేసే విధంగా అధికారులు ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఈ విషయమై రెండు రోజుల క్రితం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం అధికారులతో సమావేశం నిర్వహించి మార్చి 31వ తేదీలోపు ఇంటి పన్నులు పూర్తి స్థాయిలో వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మున్సిపాలిటీలో విపరీతంగా పన్నులు పెరగడంతో నివాసితులు ఆందోళన చెందుతున్నారు. సిబ్బంది కూడా పూర్తి స్థాయిలో వసూళ్ల మీదే దృష్టి సారించారు.


ఓ ఇంటి యజమాని ఆస్తి పన్ను చెల్లించగా రశీదు ఇస్తున్న కమిషనర్ వెంకటేశ్వర నాయక్

మొండి బకాయిలు చెల్లించాలి

దుండిగల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను వసూళ్లలో భాగంగా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర నాయక్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో ఆస్తిపన్ను వసూళ్లను శనివారం పరిశీలించారు. ముఖ్యంగా మొండి బకాయిలున్న వారి వద్దకు వెళ్లి వెంటనే పన్నులు చెల్లించాలని సూచించారు. ఎవరైనా పెండింగ్ బకాయిలు ఉండి ఆస్తి పన్నులు చెల్లించకుంటే మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్తి పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అన్నిరకాల దుకాణదారులు ట్రేడ్ లైసెన్సులను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ లక్ష్మయ్య, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పొల్యూషన్‌తో సతమతం

- పట్టించుకోని అధికారులు
- వ్యాధుల బారిన ప్రజలు


పీసీబీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు


పీసీబీ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న బాచుపల్లి ప్రాంతాల ప్రజలు

నిజాంపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిసర ప్రాంత ప్రజలు పొల్యూషన్ సమస్యతో అల్లాడిపోతున్నారు. ఫ్యాక్టరీలపై చర్యలు తీసుకోవాలని కోరినా ఎవరూ పట్టించుకోవడంలేదు. ఈ విషయమై మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు ఆధ్వర్యంలో బాచుపల్లి ప్రాంత సంక్షేమ సంఘాల నాయకులు సనత్‌నగర్‌లోని పీసీబీ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఈఈ ఆందోళనకారులతో మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ పరిశ్రమలను తనిఖీ చేస్తున్నామని, ట్రీట్‌మెంట్ ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్ లోపాలను కొన్నింటిని గుర్తించామని, వాటిని ఆధునీకరించాలని నోటీసులు అందజేశామని చెప్పారు. అదేవిధంగా విజిలెన్స్ టీంను సాయంత్రం నాలుగు గంటల నుంచి రౌండ్స్ వేయాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు విజిలెన్స్ టీం సభ్యులు కాలనీల సంక్షేమసంఘాల సభ్యులను కలిసి ఫిర్యాదులను కూడా తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా ఎయిర్ క్వాలిటీ మెజర్‌మెంట్ సిస్టమ్ మిషనరీలను ఒకటి హిల్‌కౌంటీ, రెండోది ప్రణీత్ లీఫ్‌లో ఏర్పాటు చేయనున్నామని ఆయన ఆందోళనకారులకు తెలిపారు. ఈ విషయాలను ఆందోళనకారులు అంగీకరించారు. ఏది ఏమైనా పొల్యూషన్‌తో తాము ప్రతిరోజు సతమతమవుతున్నామని బాచుపల్లి, ఐడీఏ బొల్లారం ప్రాంతాల నుంచి వస్తున్న విషవాయువులతో నరకం చూస్తున్నామని, వ్యాధుల బారిన పడుతున్నామని మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి తెలిపారు. ఇదే తరహాలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమస్యను పరిష్కరించాలని విన్నవించుకున్నారు.

వంద ఫీట్లను వదిలి విద్యుత్ స్తంభాలను వేయాలి

దుండిగల్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామం నుంచి శంబీపూర్ ఔటర్ రింగురోడ్డుకు వెళ్లే దారిలో ప్రధాన రహదారికి 20 ఫీట్ల వెడల్పు లేకుండా రోడ్డుకు దగ్గరగా వేస్తున్న విద్యుత్ స్తంభాలను నిలిపి వేయాలని దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి విద్యుత్ అధికారులను కోరారు. మల్లంపేట నుంచి బౌరంపేట వరకు ఈ రోడ్డును వంద ఫీట్ల వెడల్పు చేస్తున్నట్లు అప్రూవల్ చేశారని, కొద్దిమేర పనులు కూడా మొదలు పెట్టారన్నారు. ఈ నేపథ్యంలో వంద ఫీట్ల తర్వాత స్తంభాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. ఈ రోడ్డు ముఖ్యంగా మినీ హైవే లాంటిదని, ఇప్పుడు స్తంభాలు వేస్తే వాటిని తీయడానికి విద్యుత్ అధికారులు ఇబ్బందులు పడాల్సి ఉంటుందని అన్నారు. అందుకే ముందస్తుగా పరిష్కారం చూపాలని, వంద ఫీట్ల లైన్ వేయడం వల్ల ట్రాఫిక్ సమస్య మరింత పెరుగుతుందని, రోడ్డు విస్తరణ సమయంలో మరలా లైన్ మార్చడానికి ప్రజాధనం వృథా అవుతుందని తెలిపారు. అందుకే అలాంటి సమస్యకు ముందస్తుగానే శాశ్వత పరిష్కారం చూపాలని కృష్ణారెడ్డి కోరారు.


రోడ్డుకు అనుకుని ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న స్తంభాలు


వివాదానికి కారణమైన ప్లాటు


ఇరువురికి సర్దిచెబుతున్న పోలీసులు

వివాదాస్పదంగా.. ఖాళీ ప్లాటు

కుత్బుల్లాపూర్, మార్చి 15(ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సంజీవయ్యనగర్‌లో ఉన్న ఖాళీ స్థలాల వివాదం దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది. మూడు దశాబ్దాల క్రితం కాలనీ ఆవిర్భవించగా అప్పట్లోనే స్థానికుల అవసరాల కోసం 148 ప్లాట్ నంబరులో సుమారు 250 గజాల స్థలాన్ని వదిలినట్లు కాలనీ వాసులు తెలుపుతున్నారు. అయితే కొంతకాలంగా ఆ స్థలం తమదేనంటూ కొందరు అక్కడికి రావడం, స్థానికులు అడ్డుకోవడంతో గొడవలు జరగడం పరిపాటిగా మారింది. శనివారం ఆదినారాయణ అనే వ్యక్తి సదరు ప్లాట్‌లో బోరు వేయిస్తుండగా కాలనీకి చెందిన యాదగిరి, శ్రీధర్, గంగాధర్‌తో పాటు పదుల సంఖ్యలో స్థానికులు అక్కడికి చేరుకుని అది సంక్షేమసంఘం కోసం కేటాయించిన భవనమని, బోరు వేయొద్దని ప్రాధేయపడ్డారు. ఆ స్థలం 2023లో గోలి లక్ష్మికి మండల రెవిన్యూ అధికారులు జీఓ నంబర్ 59 కింద పట్టాలు ఇచ్చారని, ఆమె వద్ద తాము కొనుగోలు చేశామని ఆదినారాయణ పేపర్లను చూపించారు. కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడుతుండటంతో స్థానికులు 100 నంబర్‌కు సమాచారం అందించారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను తెలుసుకున్నారు. సమస్యను సంబంధిత అధికారులతో చర్చించుకుని పరిష్కరించుకోవాలని, లేదంటే కోర్టులో తే ల్చుకోవాలని చెప్పి ఇరువురిని అక్కడి నుంచి పంపించారు.

వేసవిలో.. తాగునీటి అవస్థలు

- పెరిగిన నీటి వినియోగం
- జనాభాకు అనుగుణంగా సరఫరా చేయాలి

పేట్‌బషీరాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఎండలు మండుతున్నాయి. కుత్బుల్లాపూర్‌లో రోజురోజుకు నీటి వినియోగం పెరుగుతోంది. అలాగే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి సరఫరాను కూడా పెంచాల్సిన అవసరం ఉంది. 2019లో కుత్బుల్లాపూర్‌లో 6 లక్షల 30వేలమంది జనాభాకు 19ఎంజీడీ నీటిని విడుదల చేసేవారు. ప్రస్తుతం సుమారు 7లక్షల 50వేలు పైచిలుకు ఉన్న జనాభాకు తక్కువ ఎంజీడీ నీటి విడుదల కావడంతో ఏమాత్రం తాగునీరు సరిపోక అవస్థలు పడుతున్నారు. అందుకని అధికారులు దీనికి తగ్గట్లుగా ప్రణాళికలు రూపొందించాలని ప్రజలు కోరారు. పలు కాలనీల్లో రోజువిడిచి రోజు నీటిని విడుదల చేస్తుండగా కొన్ని కాలనీలకు నాలుగైదు రోజులకు ఒకసారి, మరికొన్ని కాలనీలకు తొమ్మిది రోజులకు ఒకసారి విడుదల చేస్తున్నారు. కాలనీలలో నీటి వినియోగం రోజురోజుకు పెరుగుతుండటంతో నీరు సరిపోవడంలేదు. ఒకవేళ బోర్లను వేసినా, 15వందల అడుగుల పైచిలుకు వేస్తేనే నీరు పడుతోందని జనం అంటున్నారు. దీంతో నీటిని కొనుగోలు చేయడానికి ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉంటే రానున్న కాలంలో నీటి ఎద్దడి మరింత పెరుగుతుందని ప్రజలు భయాందోళ చెందుతున్నారు. కుత్బుల్లాపూర్‌లోని పలు సెక్షన్లలోని షాపూర్‌నగర్, జగద్గిరిగుట్ట, చింతల్, సుచిత్ర అల్వాల్, జగద్గిరిగుట్టలలో 20.4ఎంజీడీ నీరు సరఫరా జరుగుతుంది. జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎస్‌రెడ్డినగర్, బ్యాంక్‌కాలనీ, న్యూవివేకానందనగర్, రాఘవేంద్రాకాలనీ, బొద్దనగర్, వెన్నెలగడ్డ, చింతల్, గ్రీన్‌పార్కు, ఆదర్శనగర్ తదితర ప్రాంతాల్లో నీరు సరిగా రావడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల ఎంఎస్‌రెడ్డి నగర్‌లో మంచినీటి సరఫరా సరిగా జరగకపోవడంతో స్థానికులు రోడ్డుపై ఖాళీ బిందెలతో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు నీటిఎద్దడి ఉన్న కాలనీలకు సక్రమంగా నీటిని సరఫరా చేయాలని పలువురు కోరుతున్నారు.


ఐడీపీఎల్‌లోని జలమండలి కార్యాలయం

వర్గీకరణ ప్రకారం నియామకాలు చేపట్టాలి

దుండిగల్, మార్చి 15(ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, చట్టాలను త్వరగా అమల్లోకి తీసుకురావాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు తేకల చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఇదే విషయమై బాచుపల్లి తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని అన్నారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 సంవత్సరాలుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆ విషయాన్ని గుర్తించి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను బలపరుస్తూ చారిత్రాత్మక తీర్పునిచ్చిందన్నారు. తీర్పు తర్వాత కూడా ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమన్నారు. మార్చి 17న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ప్రవేశపెడతామని ప్రకటించిన ముఖ్యమంత్రి అప్పటివరకు ఉద్యోగ ఫలితాలు నిలిపివేస్తే బాగుంటుందని అన్నారు. వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్, నవీన్, ప్రశాంత్, హరిప్రసాద్, అశోక్, చరణ్ తదితరులున్నారు.



తెలుగు యూనివర్సిటీ ముందు నిరసన తెలుపుతున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు


ఎమ్మెల్సీ సత్యంను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

ఎమ్మెల్సీని సన్మానించిన నాయకులు

జీడిమెట్ల, మార్చి 15(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో పనిచేస్తే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చునన్న దానికి ఉదాహరణగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ సత్యంను చెప్పవచ్చని సీపీఐ కుత్బుల్లాపూర్ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. ఎమ్మెల్సీ సత్యంను కుత్బుల్లాపూర్ సీపీఐ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పల్లా వెంకటరెడ్డి, హరినాథ్, శ్రీనివాస్, సదానంద్, వెంకటేష్, బాబు, జంబు పాల్గొన్నారు.



ఆలయ సందర్శన

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని శ్రీరామచంద్రస్వామి ఆలయాన్ని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆయనను ఆశీర్వదించారు.

- నిజాంపేట, మార్చి 15 (ఆంధ్రజ్యోతి)

బెల్ట్ షాపులపై కేసులు

నిజాంపేట్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం నాడు హోలీ నిబంధనలను అతిక్రమించి అక్రమంగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి రూ.17వేల రూపాయల విలువ చేసే 95 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు బాచుపల్లి పోలీసులు పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన వ్యక్తులను రిమాండ్‌కు తరలించారు.

విధులకు ఆటంకం.. కేసు నమోదు

- అధికారులను అడ్డుకున్న కబ్జాదారులు

పేట్‌బషీరాబాద్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని సరోజని గార్డెన్ సర్వే నంబర్ 48లో ప్రభుత్వ స్థలం (అర్బన్ సీలింగ్ ల్యాండ్)ఉంది. ఈ స్థలంలో బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మించడానికి నిబంధనలకు విరుద్ధంగా పత్రాలను సృష్టించి కొందరు అనుమతులు పొందారు. స్థలాన్ని చదునుచేస్తున్న సమయంలో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో రెవెన్యూ అధికారులు స్థలాన్ని సందర్శించి దాదాపు 5వేల గజాల పైచిలుకు యూఎల్‌సీ భూమి ఉందని, ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని గత డిసెంబరులో అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వ బోర్డులను కబ్జాదారులు తొలగించారు. విషయం తెలుసుకొన్న రెవెన్యూ అధికారులు ఈ నెల 13న ఆ స్థలంలో బోర్డును ఏర్పాటుచేసేందుకు వెళ్ళగా కొంతమంది భూఆక్రమణదారులు అడ్డగించి వారి విధులకు భంగం కలిగించారు. దీంతో ఆర్ఐ విజయ్‌కుమార్ పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసుల రక్షణతో బోర్డును ఏర్పాటుచేశారు. విధులకు భంగం కలిగించిన రథన్‌కుమార్, శ్రీనివాస్‌రావు, శేఖర్‌బాబు, వెంకట్రావ్, సతీష్‌లపై రెవెన్యూ అధికారులు ఫిర్యాదుచేయగా పోలీసులు కేసునమోదు చేసినట్లు తెలిపారు. జాతీయ రహదారి ఎన్‌హెచ్-44కి అనుకొని ఉన్న ఈ స్థలం కోట్ల రూపాయల విలువ చేస్తుందని, దీనికి పక్కనే ఉన్న యూఎస్‌సీ స్థలాన్ని కబ్జా చేసేందుకు ఓ అధికార పార్టీకి చెందిన నాయకులు ఉన్నట్లు తెలుస్తుంది. ఉన్నతాధికారులు కలుగజేసుకొని ఈ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.



ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన బోర్డు


విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందిస్తున్న సొసైటీ సభ్యులు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

జీడిమెట్ల, మార్చి 15(ఆంధ్రజ్యోతి): పేద విద్యార్థులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పేబ్యాక్ టు ది సొసైటీ అధ్యక్షుడు పీతల కుమార్ అన్నారు. జగద్గిరిగుట్ట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు సొసైటీ తరపున పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుభాష్‌చంద్రరెడ్డి, మల్లేష్‌లు మాట్లాడుతూ కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, శ్యాంసన్, వీరయ్య, అబ్రహాం, పరుషరామ్, రాజ్‌కమల్, ఏడుకొండలు, గౌతమ్ పాల్గొన్నారు.

'టెన్త్'కి మరో ఐదు రోజులే..

పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు

- ఒత్తిడికి గురికావద్దని సూచిస్తున్న మానసిక వైద్యులు, నిపుణులు
- ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారంటున్న ఉపాధ్యాయులు



బీహెచ్ఈఎల్ లోని హైస్కూల్‌లో పరీక్షలకు సిద్ధమవుతున్న టెన్త్ విద్యార్థులు

ఖైల్‌కాలనీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న పదవతరగతి వార్షిక పరీక్షలకు ఇంకా ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ నెల 21వ తేదీ నుంచి పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ ఇప్పటికే ఏర్పాట్లను పూర్తిచేసింది. కాగా పరీక్షలకు ఇంకా కొద్దిరోజులే మిగిలి ఉండడంతో విద్యార్థుల్లో టెన్షన్ మొదలైంది. మంచి మార్కులు సాధించాలనే ధృడసంకల్పంతో విద్యార్థులు రేయింబవళ్లు చదువుతూ ర్యాంకుల కోసం తపనతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. కాగా పరీక్షలపై ఒత్తిడి తగ్గించుకుని, ఏకాగ్రతతో చదవాలని వైద్య నిపుణులు, విద్యావేత్తలు సూచిస్తున్నారు. భయాన్ని వీడి మానసిక ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని వైద్యులు సూచిస్తున్నారు. తల్లితండ్రులు కూడా పిల్లలపై ఒత్తిడి తీసుకురావద్దని, వారిని ప్రోత్సహించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.

ఇప్పటికే అన్ని పాఠశాలల్లో పోర్షన్ పూర్తిచేసి విద్యార్థులకు రివిజన్‌లు మొదలు పెట్టారు. గతేడాది ప్రశ్నాపత్రాలు, నమూనా పేపర్లతో విద్యార్థులకు



శేరిలింగంపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

పరీక్షా విధానంపై అవగాహన కల్పిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. మంచి మార్కులు సాధించాలనే ఉద్దేశంలో విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికను రూపొందించి, విద్యార్థులకు మెలకువలను నేర్పిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తోంది. మార్చి 21 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలకు శేరిలింగంపల్లిలో గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 6,090 మంది విద్యార్థులు, 28 కేంద్రాల్లో పరీక్షలకు హాజరవుతున్నారు.

అత్యధిక మార్కులు సాధించే సబ్జెక్ట్ గణితం



గణితం అత్యధిక మార్కులు సాధించే సబ్జెక్ట్. విద్యార్థులు దీనిపై పట్టుసాధిస్తే వందశాతం మార్కులు సాధించవచ్చు. మంచి ఫలితాలు సాధించాలంటే వాస్తవ సంఖ్యలు, బహుపదులు, గ్రాస్‌లెక్కలు పాఠ్యాంశాల్లో ముఖ్యమైన సమస్యలపై దృష్టి సారించాలి. ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి, ప్రతీ ప్రశ్నను అర్థం చేసుకుని జవాబులు రాయాలి. ఈ సూచికలు పాటిస్తూ వాటిపై పలుమార్లు ప్రాక్టీస్ చేస్తే ప్రతీ విద్యార్థి గణితంలో సులభంగా ఉత్తీర్ణతతో పాటు వందశాతం మార్కులు సాధిస్తారు.

- మహీందర్‌రెడ్డి, గణిత ఉపాధ్యాయుడు

తెలుగులో అక్షరదోషాలు లేకుండా రాస్తే పూర్తి మార్కులు



పద్యభాగంలో కవి పరిచయం, గద్యంలో ప్రక్రియలు, వార్త నివేదిక, దినచర్య, సందులు, సమాసాలు, పర్యాయ పదాలు, లేఖ, సంపాదకీయాలు, అలంకారాలు, జాతీయాలు, సామెతలు, ప్రక్రియలు ప్రశ్నావళి, చందస్సులో వృత్తపద్యాలపై దృష్టి పెట్టాలి. తెలంగాణ కవులు, కళాకారులు, ఇతిహాసాలు వంటి అంశాలతో పాటు రామాయణం, ప్రాశస్త్యం, నిర్మాణాలు, వృత్తాంతాలు వంటి అంశాలపై పట్టు సాధిస్తే అధిక మార్కులు సొంతం చేసుకోవచ్చు.

- సంజీవరావు, తెలుగు ఉపాధ్యాయుడు



ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కృష్ణారావు

హైదర్‌నగర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హైదర్‌నగర్‌లో శనివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి, ప్రార్థనలు చేసిన అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఉపవాసం ఉండి నియమ నిష్ఠలతో ప్రార్థనలు చేసి విందు ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, బీఆర్ఎస్ నాయకులు సతీష్ రావు, టీడీపీ నాయకుడు కొడాలి రవికుమార్ పాల్గొన్నారు.



ప్రాపర్టీ షో పరిష్కార వేదికలో ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి, అధికారులు

పన్ను చెల్లింపుల్లో సమస్యలు ఉంటే పరిష్కరించుకోండి : ఉప కమిషనర్

చందానగర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ఆదాయం పన్ను చెల్లింపుల్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రాపర్టీ షో పరిష్కార వేదిక ఎంతో ఉపయోగపడుతుందని చందానగర్ మున్సిపల్ సర్కిల్-21 ఉపకమినర్ పి.మోహన్‌రెడ్డి అన్నారు. చందానగర్ సర్కిల్ కార్యాలయలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రాపర్టీ షో పరిష్కార వేదికను నిర్వహించారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్ల నుంచి నాలుగు దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. 5 దరఖాస్తులల్లో పన్ను ఎక్కువగా వస్తుందని, డొమెస్టిక్ ఉండగా కమర్షియల్ బిల్లు వస్తుందని వాటిని సరిచేయాలని పలువురు అధికారులను కోరారు. వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ మహేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్లు విజయ్‌కుమార్, కృష్ణ, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, తదితరులు ఉన్నారు.



నేలమట్టమయిన ఫుడ్ కోర్టు

అక్రమ నిర్మాణం కూల్చివేత

గచ్చిబౌలి, మార్చి 15, (ఆంధ్రజ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఫుడ్ కోర్టును జీహెచ్‌ఎంసీ అధికారులు శనివారం కూల్చివేశారు. శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ వివరాల ప్రకారం.. గచ్చిబౌలి డీఎల్ఎఫ్ పక్కన ఇంతియాజ్ హైమద్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్డు నిర్మించుకొని వ్యాపారాలు చేస్తున్నాడు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించక పోవడంతో పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేశారని ఫుడ్ కోర్టు యజమాని ఇంతియాజ్ హైమద్ ఆవేదన వ్యక్తం చేశాడు.



జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

భారతీనగర్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి

ఖైల్‌కాలనీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): భారతీనగర్ డివిజన్ పరిధిలో గల పలు కాలనీలల్లో అభివృద్ధి, నిర్మాణాల కోసం రూ.2 కోట్లతో రూపొందించిన ప్రతిపాదిత పనులకు ప్రత్యేక నిధులను కేటాయించాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డిని డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఆయనను కలిసి వివిధ సమస్యలపై చర్చించి రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు ఆదర్శ్‌రెడ్డితో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బాంబేకాలనీలో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌కు ప్రహరీ నిర్మాణం, రైతు బజార్ పార్కింగ్ ప్రాంగణంలో గ్రిల్స్ ఏర్పాటు, మ్యాక్ సొసైటీ కాలనీలో ప్రహరీ నిర్మాణం తదితర పనులకు నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభించాలని కోరారు.

హెచ్ఐజీ కాలనీ, ఎల్ఐజీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఎల్ఐజీ కాలనీలో కమ్యూనిటీ హాల్ వద్ద డ్రైన్ పనులు, కాలనీలలో వివిధ నిర్మాణాలకు నిధులను విడుదల చేసి, టెండర్లను పిలిచి పనులను చేపట్టాలని కోరారు. డివిజన్ పరిధిలో స్వచ్ఛ్ ఆటోల గురించి ఏఎంహెచ్‌ఓతో సమావేశమై కాలనీలల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని కోరారు. కాగా వినతిపై సానుకూలంగా స్పందించిన జడ్‌సీ పనులను పరిశీలించి నిధులను మంజూరు చేస్తామని తెలిపారు.

తాగునీటి సరఫరాలో అంతరాయం : ఏఈ

గచ్చిబౌలి, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): మెట్రోవాటర్ డోయాన్స్ కాలనీలో జరుగుతున్న రోడ్ల నిర్మాణ పనుల కారణంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న సెక్షన్ ట్యాంకర్లు ఆలస్యం అవుతున్నాయని సెక్షన్ ఏఈ సందీప్ కుమార్ అన్నారు. ఈ క్రమంలో కొండాపూర్ సెక్షన్ ట్యాంకర్లు, డోయాన్స్ కాలనీ ట్యాంకర్లు ఒకే సెక్షన్ నుంచి సరఫరా చేయడం, దీంతో ట్యాంకర్లు ఎక్కువగా ఉండడంతో నీటి సరఫరాలో కొంత ఆలస్యం, అంతరాయం కలుగుతుందని తెలిపారు. సుమారు 15 రోజుల వరకు ఈ సమస్య ఉంటుందని, తరువాత ఏ రోజుకారోజు ట్యాంకర్లను సరఫరా చేయడం జరుగుతుందని వివరించారు. ప్రస్తుతం 24 గంటల్లో సరఫరా అయ్యే ట్యాంకర్లు ఇక నుంచి 28 గంటల సమయం పడుతుందని, ఈ అసౌకర్యాన్ని ప్రజలు గమనించి తమకు సహకరించాలని ఏఈ తెలిపారు.

కనుల పండువగా నృసింహ కల్యాణం



గజవాహనంపై అమ్మవారి ఊరేగింపు



కోనేరు చక్రస్నానం నిర్వహిస్తున్న పూజారులు

ఖైల్‌కాలనీ, మార్చి15 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ కాలనీలోని అభిషేక లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వారం రోజులుగా జరుగుతున్న మహాలక్ష్మి హోమం, బ్రహ్మోత్సవాలు శనివారం ఉగ్రరూపుని కల్యాణంతో ముగిశాయి. ఉదయం స్వామివారి మూల విగ్రహానికి 12 నదీ జలాలతో విశేష ఫల పంచామృతాభిషేకం, పుష్పార్చన, యాగశాలలో సామ్రాజ్య లక్ష్మీహోమం, శాంతి హోమం, మహాపూర్ణాహుతి నిర్వహించారు. దేవాలయ ఆవరణలో గల కోనేరులు స్వామి వారి ఉత్సవ విగ్రహాల చక్రస్నానం, తెప్పోత్సవం జరిగాయి. విష్ణు సహస్రపారాయణం, తిరుకల్యాణ మహోత్సవం, ధ్వజారోహణ, పరిక్రమణం, క్షమాప్రార్థన, మహాకుంభ సంప్రోక్షణ, మహాదాశీర్వచనం తదితర ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయి.

వేంకటేశ్వర స్వామికి ఘనంగా పూజలు

చందానగర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేశారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామికి అభిషేకం, అర్చనలు హోమం పూజలు చేసి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు సత్యసాయి సుదర్శనం, భక్తులు ఉన్నారు. చందానగర్ హుడా కాలనీ హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం వ్యవస్థాపక చైర్మన్ కొండా విజయ్‌కుమార్ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు.



వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణలో భక్తులు



క్షేత్రస్థాయిలో వివరాలు తెలుసుకుంటున్న అడిషనల్ సీసీపీ గంగాధర్

హౌసింగ్‌బోర్డు స్థలం పరిశీలన

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కైత్లాపూర్‌లోని టీజీహెచ్‌బీ స్థలాన్ని శనివారం జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు సందర్శించారు. ఇటీవల సర్వే నంబర్ 988లో ఓ ప్రైవేటు బిల్డర్ మూడు టవర్ల నిర్మాణం కోసం 40 అడుగుల రోడ్డు చూపించి జీహెచ్‌ఎంసీ నుంచి అనుమతులు తీసుకొని నిర్మాణ పనులు చేపట్టాడు. సదరు నిర్మాణానికి చూపించిన రోడ్డు స్థలం హౌసింగ్‌బోర్డుకు చెందిందని వెస్ట్రన్ డివిజన్ ఈఈ కిరణ్‌బాబు సోమవారం జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అడిషనల్ సీసీపీ గంగాధర్, కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ సీపీ గణపతి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇది హౌసింగ్‌బోర్డుదే అని తేల్చినట్లు టీజీహెచ్‌బీ వెస్ట్రన్ డివిజన్ ఈఈ కిరణ్‌బాబు తెలిపారు.

సీపీఐ పేదల పార్టీ : జి.కృష్ణ

హైదర్‌నగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మండల పరిధిలో సీపీఐ మహాసభ ఎం.దావీద్ అధ్యక్షతన శ్రీశ్రీనగర్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ హాజరై మాట్లాడుతూ సీపీఐ పేద ప్రజల పార్టీ అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అర్హులైన పేద ప్రజలకి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందేవిధంగా పాటుపడాలని కోరారు. అనంతరం ఇంద్రనగర్ శాఖ కార్యదర్శిగా చంద్రమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాములు, లక్ష్మయ్య, మాధవి, కనకమ్మ, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

ఫతేనగర్, మార్చి 15 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధి భరత్‌నగర్, ఎస్పీనగర్, జేపీనగర్‌లో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ శనివారం పర్యటించి బస్తీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్తీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని ప్రెషర్ తక్కువగా ఉన్నందున ఒక్క బిందె నీరు పట్టుకోవాలన్నా ఇబ్బంది పడాల్సి వస్తోందని బస్తీ వాసులు కార్పొరేటర్‌కు విన్నవించారు. జేపీనగర్‌లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉన్నదని స్థానికులు ఆవేదనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు పట్టాలని జలమండలి డీజీఎం శివ, మేనేజర్ జెక్కీకి కార్పొరేటర్ సూచించారు.



విజయశాంతికి అభినందన

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సినీనటి విజయశాంతిని శనివారం కాంగ్రెస్ పార్టీ బాలాజీనగర్ డివిజన్ సీనియర్ నాయకులు సాధుప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమెను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. సలీం, జోగారావు, కొండల్‌రెడ్డి, శంకరయ్య, మల్లి, రాము, గణేష్, రాజశేఖర్ ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ (ఆంధ్రజ్యోతి)





'ఒక్కపూట' కష్టాలు..



ఒంటి పూట బడులు శనివారం ప్రారంభమయ్యాయి. ఒక పక్క మధ్యాహ్నానికే ఇంటికి వెళ్తున్నామన్న ఆనందం.. మరొపక్క బయటకు రాగానే మండుతున్న ఎండల వల్ల ఇబ్బందులు పడ్డారు. కేపీహెచ్‌బీ, బాలాజీనగర్ పరిసర ప్రాంతాల్లోని పాఠశాలల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు పిల్లల రాక కోసం తల్లిదండ్రులు ఎదురు చూపులు తప్పలేదు. మండుతున్న ఎండలకు మిట్టమధ్యాహ్నం చున్నీలు, పైట కొంగులు తలపై వేసుకొని చిన్నారుల రాక కోసం ఎదురు చూశారు. కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపు సమీపంలోని విజేత సూపర్‌మార్కెట్ లేన్, హౌసింగ్‌బోర్డు ఫంక్షన్‌హాల్ వద్ద ఉన్న పాఠశాలల వద్ద తల్లిదండ్రుల నిరీక్షణ కనిపించింది. హైస్కూల్ విద్యార్థులు సైతం ఎండకు విలవిలలాడిపోతూనే ఇంటికి చేరుకున్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, (ఆంధ్రజ్యోతి)

రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడి మృతి



రాజన్ (ఫైల్)

హైదర్‌నగర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనాన్ని భారీ ట్రక్ ఢీ కొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. కేపీహెచ్‌బీ ఎస్సై మన్యం వివరాల ప్రకారం... కేరళకు చెందిన ఫన్నీ రాజన్ (39) బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి కుత్బుల్లాపూర్ సుభాష్‌నగర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. రాజన్ చింతల్‌లోని భార్గవ్ ఎంటర్‌ప్రైజెస్‌లో సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం మియాపూర్ నుండి కూకట్‌పల్లి వైపు ద్విచక్రవాహనంపై వస్తుండగా మెట్రోపిల్లర్ 681వద్దకు రాగానే వెనుక నుండి వేగంగా వచ్చిన భారీ లారీ రాజన్ వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో అతడు కిందపడటంతో హెల్మెట్ ఊడిపోయి రాజన్ తలకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. లారీ డ్రైవర్ రాహుల్ కుమార్ కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని కాంట్రాక్టర్..



మాల్యాద్రి

మియాపూర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనంపై వస్తున్న ఓ సివిల్ కాంట్రాక్టర్ వాహనాన్ని వాటర్ ట్యాంకర్ ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కూకట్‌పల్లి మాల్యాద్రి (31), శ్యామల దంపతులకు ఇద్దరు కుమారులు. మాల్యాద్రి సివిల్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన విధులు ముగించుకుని ఇంటికి వెళ్తుండగా ఆయన వాహనాన్ని హుడా మయూరినగర్‌లో వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కానిస్టేబుల్‌ను బెదిరించిన నలుగురిపై కేసు

బాలానగర్, మార్చి 15(ఆంధ్రజ్యోతి): ఎందుకు న్యూసెన్స్ చేస్తున్నారని విధి నిర్వహణలో ఉన్న పెట్రోమొబైల్ కానిస్టేబుల్ అడిగినందుకు అతనిపై దురుసుగా ప్రవర్తించి, అంతు చూస్తామని బెదిరించినందుకు నలుగురిపై బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాలానగర్ సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం... హోలీ సందర్భంగా శుక్రవారం సాయంత్రం కొందరు న్యూసెన్స్ చేస్తున్నారని బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి గిరినగర్ నుంచి డయల్ 100కు ఫోన్ వచ్చింది. దీంతో పెట్రోమొబైల్-2 ఇన్‌చార్జి ఎం.శంకర్ గిరినగర్‌కు చేరుకున్నాడు. అప్పటికే అక్కడ ఒక లేడీ మరో ముగ్గురు యువకులు కిరాణా షాపు ముందు హల్‌చల్ చేస్తున్నారు. ఎందుకు గొడవ చేస్తున్నారని అడిగినందుకు శంకర్‌ను నెట్టి వేసి 'నీ అంతు చూస్తాం' అని బెదిరించారు. అందులో ఒక వ్యక్తి 'నేను రిపోర్టర్' అని బెదిరిస్తూ వీడియో తీయడంతో... తనను బెదిరించినందుకు గాను శంకర్ ఇచ్చిన ఫిర్యాదులో శేఖర్, అఖిల్, ఆదిత్య, కళ అనే మహిళ (మొత్తం నలుగురు) పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ర్యాలీలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, ఆస్పత్రి వైద్యులు, ఉద్యోగులు

వాసన్ ఐకేర్ గ్లకోమా ఉచిత పరీక్షలు

హైదర్‌నగర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ ఇంపీరియర్ కాంప్లెక్స్‌లోని వాసన్ ఐకేర్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఫ్రీ గ్లకోమా స్క్రీనింగ్ ప్రోగ్రామ్ క్యాంప్‌నకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్లకోమా అనేది చాలా ప్రమాదకరమని, 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని, అలాంటి వారికోసమే ఈ రోజు వాసన్ ఐ కేర్ సంస్థ గ్లకోమా పరీక్షలు అన్ని శాఖల్లో ఈ నెలాఖరు వరకు ఉచితంగా చేస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డాక్టర్ రవికుమార్, గ్లకోమా డాక్టర్ మయూరి పాల్గొన్నారు.



కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కాలనీల వాసులు

కాలనీలో మౌలిక సమస్యలపై వినతి

మియాపూర్, మార్చి15 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్ స్టాలిన్‌నగర్, ముజఫర్ అహ్మద్‌నగర్ కాలనీల మైనార్టీ నాయకులు హెచ్‌ఎంటీ కాలనీలో రెయిన్ బో హోమ్స్ కమ్యూనిటీ సభ్యులు శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. స్థానిక సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. డ్రైనేజీ, మంచినీటి కొరత సమస్యలను విడతల వారీగా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మెహిన్, యధుల్లా, కాజా, ఇబ్రహీం, భాష, మక్బూల్, అజీమ్, నాయకులు రాజుగౌడ్, విజయ్, పాండు, కమ్యూనిటీ వాసులు పాల్గొన్నారు.